# మద్రాసు ఋణసమాధాన (విమోచన) చట్టము.

( 1936 సం॥ పదకొండవ ఆక్టు )

(మద్రాసు గవర్నమెంటువారు ప్రకటించిన రూల్సు, మతలబులతో సహా.)

ఋణవిమోచనకొరకు యేర్పరచబడినది.
ఋణబాధచే పీడింపబడు భూస్వాములకు, రైతులకు
మిక్కిలి అనుకూలమైన చట్టము.

---

SINO. 172 / Acc NO. 6081

గుంటూరు జిల్లాకోర్టు వకీలు,
మొరుసుపల్లి హనుమంతరావు, బి.యే.,యం.యల్., గారు
వ్రాసిన తెలుగు తర్జుమా.

గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు, మ. రా. శ్రీ,
సురభి తులసీదాసు, బి. యే., బి. యల్., గారి
తొలిపలుకుతో.

OFFICE OF THE ... 9 - MAR 1947

All Rights Reserved.] 1937 [ వెల 0—6—0

71

# మద్రాసు ఋణసమాధాన (విమోచన) చట్టము.

(1936 సం॥ పదకొండవ ఆక్టు)

(మద్రాసు గవర్నమెంటువారు ప్రకటించిన రూల్సు
మతలబులతో సహా.)

ఋణవిమోచనకొరకు యేర్పరచబడినది.
ఋణబాధచే పీడింపబడు భూస్వాములకు, రైతులకు
మిక్కిలి అనుకూలమైన చట్టము.

---

గుంటూరు జిల్లాకోర్టు వకీలు,
మొరుసుపల్లి హనుమంతరావు, బి.యే.,యం.యల్., గారు
వ్రాసిన తెలుగు తర్జుమా.

గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు, మ. రా. శ్రీ
సురభి తులసీదాసు, బి. యే., బి. యల్., గారి
తొలిపలుకుతో.

మొదటికూర్పు 1000 ప్రతులు.

All Rights Reserved.] 1937 [ వెల 0-6-0

OFFICE OF THE REGISTRAR
-MAR 1937
MADRAS

గుంటూరు
ప్రభాకర ముద్రాక్షరశాలయందు,
ముద్రింపఁబడియె.

OFFICE OF THE REGISTRAR ... 9-MAR 1937

# తొలిపలుకు.

ఋణదాతల కష్టములు డిక్రీలు అయినతరువాత అమలు జరుపునప్పుడు తెలియనగునని చెప్పుదురు. కాని ఋణస్థుల కష్టములు వారు ఋణములుచేసిన దినమునుండే ప్రారంభించును అని చెప్పవచ్చును. ఋణదాతలకు చట్టములవలన అనేకఆయుధములు ప్రసాదింపబడినవి. వారు క్రూర ప్రవర్తనులైనచో ఆయుధములను దుర్వినియోగముచేసి ఋణస్థులను హింసించుటకే వుపయోగించెదరు. ఋణస్థులలో కొందరు మోసగాండ్రు లేకపోలేదు. అట్టివారు హింసింపబడినను వారియెడల సానుభూతి చూపింపవలసిన అవసరముండదు. సాధారణముగా దారిద్ర్యబాధచే పీడితులైన ఋణస్థుల దీనస్థితి వర్ణింప వీలు కాదు. వర్తమాన ఆర్థిక పరిస్థితులలో ఋణస్థుల కష్టపరంపరలకు మేరయేలేదు. ఋణస్థుల దీనావస్థను కనిపెట్టియే గవర్నమెంటువారు వారికష్ట నివారణార్థము కొంచెము శ్రద్ధవహించవలసివచ్చినది. వ్యవసాయదారుల సర్వతోముఖ అభివృద్ధియే పరమావధిగా నెంచుచున్న ఘనతవహించిన రాజప్రతినిధిగారగు లిన్‌లిత్‌గో ప్రభువువారి ప్రోత్సాహకారణమున రయితుల ఋణవిమోచనకు సదుపాయములను గలుగఁజేయుటకు గవర్నమెంటువారు పూనికొనిరి. వారు ఋణస్థుల కష్టములను తొలగించుటకుచేసిన శాసనములలో మద్రాసు ఋణసమాధాన (విమోచన) చట్టము ఒకటి. ఈచట్టమునందు కొన్ని లోటుపాటులు కాన్పించుచున్నను, ఋణస్థులకు క్షేమో

దాయకముగను, గౌరవప్రదముగను ఉండగలదని ఆశకలిగించు చున్నది. ఈచట్టమును ఆధారముచేసికొని ఋణస్థులు తమ గౌరవమ్మును నిలబెట్టుకొని తమ ఋణదాతలను సమాధాన పరచి ఋణములను పరిష్కరించుకొనుటకు మంచిఅవకాశము కలిగినది. ఋణస్థులు తమకు నూతనచట్టమువలన కలిగినలాభ ములను గుర్తెరుంగుటకుగాను గ్రంథకర్తగారు ప్రయాసకోర్చి చట్టమును భాషాంతరీకరించిరి. భాషాంతరీకరణము నిర్దుష్టముగా నున్నదని చెప్పుటలో నతిశయోక్తిలేదు. సామాన్యప్రజలు సులభముగా గ్రహించగలుగునట్లు భాషాంతరీకరింపబడినది. ఋణస్థుల శ్రేయస్సునుకోరి వారు నూతనచట్టముయొక్క లాభములను సులభముగా గ్రహించుటకు గ్రంథకర్తగారు చేసినప్రయత్నము మెంతయు శ్లాఘనీయము.

గుంటూరు,
20-2-1937.

ఇట్లు,
సురభి తులసీదాసు,
డిస్ట్రిక్టు మునిసిఫ్.

OFFICE OF THE REGISTRAR OF BOOKS
9-MAR 1937
MADRAS

# పీఠిక.

1931 సం॥ లగాయతు మనదేశములోని ఆర్థికపరిస్థితులు మారిపోయి, భూములకు, పంటలకు ధరలుతగ్గి, భూస్వాములు, రయితులు, తాముచేసిన ఋణములు తీర్చజాలక మిక్కిలి బాధపడుచుండుటచే, వారి ఋణవిముక్తికొరకై, కొన్ని యేర్పాట్లుచేయుట అత్యవసరమని మద్రాసు గవర్నమెంటు వారికితోచి, యీచట్టముయేర్పరచి యిందుమూలముగా ఋణ సమాధానపు బోర్డులను స్థాపించియున్నారు. ఇదివరలో బాకీ తీర్చలేనట్టి ప్రతిమానవుడు యిన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయుట, దానిపరిష్కారముకు దీర్ఘకాలముపట్టుట, తటస్థించు చున్నది. వ్యయప్రయాసలకోర్చి ఐ. పి. దాఖలుచేసినను, అట్టివారలకు సాటివారిలో చిన్నతనముగానుండుట లోకవిదిత మే. అట్లు యిన్‌సాల్వెన్సీ పిటీషన్ పెట్టుట గిట్టని భూస్వాము లకు, రైతులకు, యిదిమిక్కిలి యుపయోగమైయున్నది. ఋణ సమాధానపు బోర్డువారు, తమదగ్గర దాఖలగు ఋణపరిష్కా రపు పిటీషనులను ఒకసంవత్సరములో తీర్మానించెదరు.

ఇదిగాక కొందరు బాకీదార్ల వుపయోగముకొరకై గవర్నమెంటువారు మద్రాసు ఋణస్థుల సంరక్షణచట్టము (1935 వ సం॥పు 7-వ ఆక్టు) ఒకదానిని ప్యాసుచేసిరి. మరియు, హెచ్చువడ్డీరేట్లతో వ్రాసినదస్తావేజులు వగయిరాలయొక్క వడ్డీ రేట్లనుతగ్గించుటకు కొన్నియేర్పాట్లనుచేసి, ఒకసారిగాబాకీ మొత్త

ములు యివ్వలేనివారికి యోగ్యతానుసారముగా వాయిదాలు యిచ్చుటనుగురించి కొన్ని జి. ఓ. లను ప్యాసుచేసియున్నారు. హైకోర్టువారు సర్క్యులర్సు పంపినారు. నూతనముగా యేర్పరచబడిన ఋణసమాధానపుచట్ట మెట్టిది, దానివలన యేమి ప్రయోజనమనిన్ని, తమకు తెలియచెప్పవలసినదని చాలామంది పార్టీలు అడుగుటచేతను, ఆచట్టము తెనిగించి ప్రచురపరచుట యుక్తమని నామిత్రులుకొందరు ప్రోత్సహించియుండుటచేతను, యీకార్యమునకు నేనుసాహసించితిని. ఇది యింగ్లీషురానివారి వుపయోగార్థము సులభశైలిలో తెలుగులోనికి తర్జుమాచేయబడినది. కొన్నిచోట్ల ఇంగ్లీషుపదములు తప్పనిసరిగా వాడవలసివచ్చినవి. ఇందలి పొరపాట్లు యేవైన నున్నచో, చదువరులు నాకు దయతో తెలిపిన, ద్వితీయముద్రణములో వాటిని సవరణచేసికొనగలనని విన్నవించుచున్నాను.

ఇట్లు,

మొరుసుపల్లి హనుమంతరావు,
ప్లీడరు.

గుంటూరు,
1—2—1937.

---

# విషయచూచిక.


| శెక్షన్. | వివరము. | పేజీ నెంబరు. |
|---|---|---|
| 1. | ఆక్టుపేర్లు, విస్తీర్ణము, ప్రారంభము ... | 1 |
| 2. | వివరములు ... ... | 2 |
| 3. | బోర్డులుస్థాపన, వాటి నిర్మాణము ... | 4 |
| 4. | ఋణస్థునికి, ఋణదాతకు సెటిల్ మెంటుచేయుటకై పెట్టవలసిన పిటీషన్ ... ... | 6 |
| 5. | పిటీషన్ యధార్థవచనము ... | ,, |
| 6. | పిటీషన్‌లో వ్రాయవలసిన హంశములు | 7 |
| 7. | పిటీషన్ త్రోసివేయుట ... ... | ,, |
| 8. | పిటీషన్‌పై ప్రొశీజరు ... ... | 8 |
| 9. | పిటీషన్ త్రోసివేయు కారణములు ... | ,, |
| 10. | సెట్టుమెంటు దాఖలుచేయమని క్రెడిటర్లకు నోటీసు | 9 |
| 11. | సెట్టుమెంటు దాఖలైన తదుపరి ప్రొశీజర్ | 11 |
| 12. | బోర్డువారు బాకీవిషయమై తీర్మానించు అధికారము | 12 |
| 13. | సాక్షిసమ్మన్లు, దస్తావేజులు హాజరుపెట్టించుట | ,, |
| 14. | రాజీయేర్పాటు, దానిరిజిస్ట్రేషన్ ఫలితము | 13 |
| 15. | స్కీములోచేరని ఆస్తి ... ... | 15 |
| 16. | స్కీములోబాకీక్రింద మొతకన్నా యెక్కువ యివ్వతగదు | 16 |
| 17. | పిటీషన్ త్రోసివేయుట ... ... | 17 |
| 18. | కొన్ని బాకీలకు సర్టిఫికెట్లుయిచ్చుట | ,, |

19. శివిలుదావాల్లు యెపుడుచెల్లవు ... 19
20. అన్యాక్రాంతములు రద్దుచేయుట ... 20
21. బోర్డువారి అనుమతి పొందిచేయు అన్యాక్రాంతములు చెల్లుట 21
22. అప్పీలు, రివిజన్ లేవు ... ... 22
23. ఆర్డరు రివ్యూచేయుట ... ... 23
24. పార్టీలు హాజరగుపద్ధతి ... ... 23
25. స్టే ఆర్డరు ... ... ... ,,
26. గవర్నమెంటు బాకీలవిషయమై రిపోర్టు ... ,,
27. లిమిటేషన్ ... ... ... 22
28. పబ్లికు సర్వెంట్సు ... ... ... ,,
29. గవర్నమెంటువారు రూల్సు యేర్పరచు అధికారము ,,

—♦ రూల్సు ♦—

1–32. మద్రాసు గవర్నమెంటువారు ప్రచురించిన రూల్సు 24–36
డెటరు పిటీషన్ మతలబు ... ... 35
క్రెడిటరు పిటీషన్ మతలబు... ... 37

శ్రీ

"ది మద్రాసు డెట్ కన్సిలియేషన్ ఆక్టు 1936"

# 1936 సంవత్సరపు మద్రాసు ఋణసమాధాన (విమోచన) చట్టము.

(మద్రాసు గవర్నమెంటువారు ప్రకటించిన రూల్సు, మతలబులతో సహా.)

(1936-వ సంవత్సరపు పదకొండవ చట్టము)

ఈచట్టమునకు మద్రాసు గవర్నరుగారు ది 29-2-1936 యున్నూ, గవర్నరుజనరల్ గారు ది 5-4-36 యున్నూ, అనుమతి యిచ్చిరి.

వ్యవసాయదారుల ఋణబాధ నివారించుటకున్నూ, వారి ఋణముల పరిష్కారముచేయుటకున్నూ, సమాధానపు బోర్డులను యేర్పాటుచేయు చట్టము.

వ్యవసాయదార్లకు వారిఋణదాతలకు రాజీకుదుర్చుట మూలముగా వారిని ఋణబాధనుండి విముక్తులచేయుట అవసరమని తోచినందుననున్నూ మరియూ యీచట్టము ప్యాసు చేయుటకుముందుగా గవర్నరుజనరల్ గారు అంగీకారము ఇచ్చి యుండుటచేతనూ,

యీక్రింద వివరించినప్రకారము చట్టము యేర్పరచడమైనది:-

ఆక్టుపేరు, విస్తీర్ణము, ప్రారంభము.

సెక్షన్ 1: (1) యీచట్టము 1936 వ సంవత్సరపు మద్రాసు ఋణసమాధాన చట్టమని పిలువబడును.

(2) ఈచట్టము చెన్నరాజధానికి యావత్తు వర్తించును.

(3) లోకలుగవర్నమెంటు నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించు తేదీనుండి యీచట్టము అమలులోనికి వచ్చును. [యీచట్టము మద్రాసుగవర్నమెంటువారి జి. ఓ. నెం. 3692, 17-12-36 ప్రకారము, 1-1-1937 నుండి అమలులోనికి వచ్చినది]

శెక్షన్ 2: ఈఆక్టులో చెప్పబడే విషయములలోగాని, సందర్భములలోగాని, వేరేఅర్థమున్నట్లయితే తప్ప యిందులో వుపయోగించబడిన పదములకు అర్థముయేమనగా :—

వివరములు.

(ఎ) 'ల్యాండ్ హోల్డరు' (భూస్వామి) అనగా, సనదీమిల్కియత్ యిస్తిమిరారుక్రింద భూమికలవాడు, జమీందారు, శ్రోత్రియందారు, జాగీరుదారు, లేదా యినాందారు, గవర్నమెంటు వారివల్లల్యాండ్ రివిన్యూగుత్తకుతీసుకొన్నవాడు, రైతువారీ సెటిలుమెంటులో యేభూమిఅయినను వున్నవాడు, లేదా సర్కారువారికి స్వంతముగా శిస్తుకట్టే భూమిగలవాడు.

(బి) 'క్షేత్రజ్ఞుడు' (టెనెంట్) అనగా, తానుసాగుచేయు భూములలో శాశ్వత జిరాయితీ హక్కుగలరైతు. మలబారులోని 'కానందారు', దక్షిణకెనారాలోని 'ముల్గేని' రైతులు యిందులో చేరెదరు.

(సి) 'వ్యవసాయము' అనుపదములో, తోటపని, జిరాయితీ సంబంధమైనపనులు, పశువులను, కోళ్ళను, తేనీగలను, పట్టుపురుగులను, పెంచుట, అభివృద్ధిచేయుట, కూరగాయల చెట్లు ఫలవృక్షాదుల పెంచుట, మొదలుగాగలవి చేరుచున్నవి.



(డి) "బోర్డు" అనగా 3 శెక్షన్ (1) సబు శెక్షన్ ప్రకారము యేర్పరచబడిన ఋణసమాధానపు బోర్డు.

(ఇ) "ఋణదాత" (క్రెడిటరు) అనగా బాకీరావలసినవాడు. కో ఆపరేటివ్ సొసైటీ (పరపతిసంఘము) కూడా యిందులో చేరుచున్నది.

(ఎఫ్) "ఋణము"అనగా ఋణదాతకు రొఖ్ఖరూపకముగాగాని వస్తురూపకముగాగాని, తాకట్టు వగైరా హామీక్రిందగాని, హామిలేకుండా, శివిలుకోర్టువారి డిక్రీక్రిందగాని, ఆర్డరుక్రిందగాని, లేక తదితరముగాగాని, బాకియివ్వవలసిన నిర్ణీత సమయమువచ్చినను రాకున్నను, యివ్వవలసినట్టి అన్ని అచ్చుదలలు. కాని, జీతముక్రింద యివ్వవలసిన బాకీలు, ల్యాండ్ రివిన్యూ, ల్యాండ్ రివిన్యూ మాదిరిగా వసూలు చేయతగు యితర బాకీలు, 1908 సం॥ పు మద్రాసు యెస్టేటుల్యాండ్ ఆక్టుప్రకారము వివరించబడిన మక్తాగాని, లిమిటేషన్ పట్టినట్టి బాకీగాని, ఋణములో చేరవు.

(జి) ఋణస్థుడు (డెటర్) అనగా :—

(I) వ్యవసాయమువల్ల ముఖ్యముగా జీవనముచేయువాడున్నూ, లేక జిరాయితీచేసుకొను క్షేత్రజ్ఞుడు (టెనెంట్),

లేదా తానుస్వీయముగాగాని, యితరత్రాగాని జిరాయితీచే యించుకొను భూస్వామిన్నీ (ల్యాండుహోల్డరు) మఱియూ,

(II) బాకీలు నూరురూపాయలకన్నా మించినవాడు.

(హెచ్) "విధించబడ్డ" అనగా యీచట్టముక్రింద యేర్పరచబడ్డ రూల్సులో నమోదయిన,

(ఐ) "హామిగల (సెక్యూర్డ్) బాకీ", అనుపదములో, తాకట్టు బాకిన్నీ, స్థిరాస్థిపై మరియెవ్విధమైన చార్జీగాని, లీన్‌గాని, దస్తావేజురీత్యాగాని, చట్టమువల్లగాని, తదితరముగాగాని, హామివుండే యావత్తుబాకీలు చేరుచున్నవి.

(జె) "సెక్యూర్డ్ క్రెడిటరు", అనగా, తనబాకీక్రింద స్థిరాస్తితాకట్టు గలవాడు, లేదా దస్తావేజు రీత్యానైతేనేమి, చట్టప్రకారమయితేనేమి, తదితరముగానైతేనేమి, స్థిరాస్తిపై లీన్‌గాని, చార్జీగాని, కలవాడు.

బోర్డుస్థాపన వాటి నిర్మాణము.

సెక్షన్ **3:** (1) లోకలు గవర్నమెంటువారు ఒక జిల్లాకుగాని, ఒకజిల్లాలోని భాగముకుగాని, ఋణసమాధానపు బోర్డును యేర్పాటుచేయవచ్చును. అట్టి బోర్డుకు వకచైరుమెన్నూ యిద్దరు మెంబర్లునున్నూ గవర్నమెంటువారు నియమించెదరు. బోర్డుచైరుమెన్ సబుజెడ్జి లేదా డిప్యూటీకలెక్టరుకన్నా తక్కువగాని ఉద్యోగముచేసినవారైనను, చేయుచున్నవారైనను అయివుండవలయును. బోర్డులోని ఒకమెంబరయినను నాన్‌అఫిషియల్ అయివుండవలెను. లోకలుగవర్నమెంటువారు కారణములను



లిఖితరూపముగా తెలియపరచుచూ బోర్డుచైరుమెన్ లేదా బోర్డుమెంబర్ల అప్పాయింటుమెంటును రద్దుచేయవచ్చును. లేదా బోర్డునే తీసివేయవచ్చును. అట్లు బోర్డును రద్దుచేసిన తేదీనుండి దాని అధికారము నశించును.

(2) బోర్డుచైరుమెన్నుగాని, మెంబర్లనుగాని, మూడు సంవత్సరములపైకాలము మించకుండా నియమింపవలయును. నియమితకాలము అయిపోయినతరువాత అట్టిచైరుమెన్నుగాని, మెంబర్లనుగాని, తిరిగి మూడుసంవత్సరములుమించకుండా నియమించవచ్చును.

(3) బోర్డుకు విధించబడే 'కోరం' వుండవలెను.

(4) బోర్డుచైరుమెన్‌కున్నూ మెంబర్లకున్నూ, భేదాభిప్రాయమువచ్చినప్పుడు, మెజారిటీ అభిప్రాయము చెల్లామణీ కావలెను. ఉభయపక్షములతట్టు అభిప్రాయములు సమానమైనచో, బోర్డుచైరుమెన్‌గారికి 'కాస్టింగువోటు' కలదు.

(5) బోర్డు రద్దుపరచుటవల్లగాని, యితరకారణమువల్లగాని అమలులోనుండి తొలగిపోయినచో, లోకలుగవర్నమెంటువారు తత్ప్రదేశమునకు కొత్తబోర్డును యెప్పుడయినను నియమించి, పాతబోర్డుకుకలిగిన అధికారము యావత్తు కొత్తబోర్డు చలాయించునట్లు యేర్పరచవచ్చును. అంతటనుండి యీ చట్టముక్రింద పాతబోర్డుకు కలిగిన అన్నిఅధికారములు కొత్త బోర్డు చలాయించనగును.

ఋణస్థునికి ఋణదాతకు సెటిలుమెంటు చేయుటకై పెట్టవలసిన పిటీషను.

సెక్షన్ 4: (1) ఋణస్థుడు (డెట్టరు) తాను సాధారణముగా కాపురమువుండే ప్రదేశముకు నియమింపబడిన బోర్డువారికిగాని, లేదా, తత్ప్రదేశముకు బోర్డు నియమింపబడనిచో, తనకు యేదైనా స్థిరాస్తి వున్న ప్రదేశములోని బోర్డువారికిగాని, తన ఋణములు పరిష్కరించవలసినదిగా పిటీషన్ పెట్టుకొనవచ్చును. కాని ఒకేకాలమందు ఒకబోర్డుకన్న యెక్కువచోట్లపిటీషన్ పెట్టకూడదు.

(2) 1-వ సబుసెక్షన్ క్రింద ఋణస్థుడు(డెటర్)పిటీషను పెట్టివుండనియెడల ఋణదాతలలో (క్రెడిటర్లలో) యెవరైనను ఋణస్థుడు పై సబుశెక్షన్ ప్రకారము యేబోర్డులో పిటీషన్ పెట్టతగునో, అచట పిటీషన్ దాఖలుచేయవచ్చును.

(3) వకేఋణస్థుని బాకీలు పరిష్కరించవలసినదిగా ఒకబోర్డుకన్న యెక్కువ బోర్డ్లలో పిటీషన్లు దాఖలయియున్నచో, యీచట్టముక్రింద యేర్పరచబడిన రూల్సుప్రకారము, ఆపిటీషన్లన్నియూ ఒకే బోర్డుకు ట్రాన్స్ఫరు చేయబడి, ఒక పిటీషన్‌గా విచారింపబడును.

పిటీషన్ యదార్థవచనము.

సెక్షన్ 5: బోర్డువారికి దాఖలుచేయు ప్రతిపిటీషన్‌యున్నూ, 1908 సం॥ పు సివిలు ప్రొశీజరుకోడ్‌లో విధించబడిన ప్లయింట్లు యేరీతిగా సంతకముచేసి ధృవపరచెదరో, అదేరీతిగా వ్రాసి సంతకములు చేసి ధృవపరచి దాఖలుచేయవలెను.



పిటీషన్‌లో వ్రాయవలసిన హంశములు.

సెక్షన్ 6: (1) ఋణస్థుడు (డెటరు) దాఖలుచేయు ప్రతి పిటీషన్‌లోను యీక్రింది సంగతులు వుండవలెను:—

(ఎ) ఋణస్థుడు బాకీలు తీర్చలేడని స్టేటుమెంటు,
(బి) ఋణస్థుడు కాపురముండు ప్రదేశము,
(సి) తాను యెవరెవరికి యెంతమొత్తము యొదులకై యివ్వవలసినది వారిపేర్లు, తనకు తెలిసినంతవరకు, లేదా, తగుజాగరూకత ప్రయత్నములవల్ల తెలుసుకోదగినంతవరకు, వారి చిరునామాలు, మరిన్ని,
(డి) ఋణస్థునికి వుండుకున్న స్థిర చరాస్తులున్నూ (అతనికి లోకులవల్ల రావలసినవానితో సహా), వాటి కిమ్మతులు, అవి యెచటవున్నవి, వాటిపై తాకట్టు, చార్జి, లీన్ వగైరాలు యేమైనా వున్న, వాటి వివరములు.

(2) క్రెడిటరు దాఖలుచేయు పిటీషన్‌లో వుండవలసిన తఫ్సీళ్ళు యేవనగా:—

(ఎ) ఋణస్థుడు(డెటరు) కాపుర స్థలమ్ము, మరియూ,
(బి) అతనివల్ల తనకురావలసిన బాకీ, దాని వివరము.

పిటీషన్ త్రోసివేయుట.

సెక్షన్ 7: పై చెప్పినట్లు 5,6, సెక్షనులలోని తఫ్సీళ్ళు వ్రాయక పోయినయెడల, పిటీషన్ త్రోసివేయవలయును. అట్లు పిటిషన్ త్రోసివేసినట్లయితే, పిటీషనరు క్రొత్తపిటీషన్ దాఖలుచేయుటకు యెట్టి అభ్యంతరము వుండదు.

శెక్షన్ 8: (1) బోర్డువారిదగ్గర 4-వ శెక్షన్ ప్రకారము, పిటీషన్ దాఖలైనమీదట, దానిని వారు 7-వ శెక్షన్ క్రింద త్రోసివేయనిపక్షమందు, హీయరింగు వాయిదావేశి, తేదీయున్నూ, యెచట విచారించునదిన్నీ, నిర్ణయించవలయును.

పిటీషన్ పై ప్రొసీజరు.

(2) 1-వ సబుశెక్షనులో తెలుపబడినవాయిదానోటీసు, రిజష్టర్డు పోస్టుద్వారా ఋణస్థునికి (డెటరుకు), ఋణదాతలకున్నూ (క్రెడిటర్లకు), పంపవలెను.

(3) పిటీషన్ ఋణదాత (క్రెడిటరు) దాఖలు చేసినట్లయితే, ఋణస్థుడు(డెటరు) హాజరై 6-వ శెక్షన్ (1) సబుశెక్షన్ లో చెప్పబడిన తప్సీళ్ళు తెలియపరచవలెను. మరియూ, అతను తెలియపరచిన క్రెడిటర్లందరికీ నోటీసులు చేయవలయును.

శెక్షన్ 9: బోర్డువారు 4-వ శెక్షన్ ప్రకారం దాఖలుచేసిన పిటీషన్ యెప్పుడయినను త్రోసివేయవచ్చును :—

పిటీషన్ త్రోసివేయు కారణములు.

(ఎ) బోర్డువారు ఋణములు పరిష్కరించుట అనుచితమనిగాని, లేదా వీలులేదనిగాని, తోచినట్లయిన, కారణములు లిఖితరూపకముగా తెలియపరచి, పిటీషన్ త్రోసివేయవచ్చును, లేదా,

(బి) పిటీషనరు, తగు శ్రద్ధతో పిటీషన్ లో వ్యవహరించుట లేదని,బోర్డువారు అభిప్రాయపడినను, త్రోసివేయువచ్చును.



అయితే. క్రెడిటరువల్ల దాఖలుచేయబడిన పిటీషన్ త్రోసివేయుటకు బదులుగా, అతని స్థానమందు మరియొక క్రెడిటరునుగాని, ఋణస్థుని (డెటరును)గాని, పిటీషనరుగా బోర్డువారు చేర్చవచ్చును. అంతటనుండి యీఆక్టుకు సంబంధించినంతవరకు అతనిని పిటీషనరుగా మోచవలయును. లేదా,

(సి) పిటీషన్ లో క్రెడిటర్లను మోసము చేయవలయునని లాలూచీగా, ప్రతిఫలసూన్యముగా, బాకీలు చేర్చినట్లయితే పిటీషన్ త్రోశివేయువచ్చును.

శెక్షన్ 10: (1) బోర్డువాడు ఋణస్థుని (డెటరును) విచారించినమీదట, అతనికి అతని ఋణదాతలకు (క్రెడిటర్లకు) సెటిలుమెంటు చేయప్రయత్నించుట యుక్తమని తోచిన యెడల, ప్రతిక్రెడిటరుకున్నూ తనకురావలసినబాకీలు తెలుపుచూ స్టేటుమెంటు దాఖలుచేయవలసినదిగా నోటీసు జారీచేయవలయును. లేదా, రూల్సుప్రకారము ప్రచురపరచవలయును. 1908 సం॥పు శివిలు ప్రొశీజర్ కోడ్‌లో విధింపబడినట్లు "క్లైంలు" యేరీతిగాసంతకములుచేసి ధృవపరచెదరో, అదేతీరున స్టేటుమెంట్లు వ్రాయించి, సంతకములుచేసి, ధృవపరచి, తమనోటీసు అందిన, లేక, పబ్లికేషన్ అయిన తేదీలగాయతు రెండుమాసములలోగా క్రెడిటర్లు బోర్డువారియెదుట దాఖలుచేయవలెను. కాని, యెవరయినా క్రెడిటరు నియమితకాలములో స్టేటుమెంటు దాఖలుచేయక

స్టేటుమెంటు దాఖలుచేయమని క్రెడిటర్లకు నోటీసు.

పోయిననూ, సరియైనకారణమున్నదని బోర్డువారు యెంచిన, అతనికిరావలసిన బాకీలస్టేటుమెంటు దాఖలుచేయుటకు ఇంకా వ్యవధియివ్వవచ్చును.

(2) ఈశెక్షన్ 3-వ సబుశెక్షన్‌కు లోబడి, పై చెప్పబడిన సబుశెక్షన్ ప్రకారము రావలసిన బాకీలనుగురించి బోర్డువారికి స్టేటుమెంటు దాఖలుచేయనియెడల, సదరుబాకీ అన్నిసమయములకు,సందర్భములకు, తీరిపోయినట్టు భావించబడును.

(3) యెవరయినా క్రెడిటరుబోర్డువారి యెదుటగాని, లేదా శివిలుకోర్టులోగాని, తనకునోటీసు జారీకాలేదనికాని, పబ్లికేషన్ జరిగినట్టు తనకు తెలియదనికాని, లేదా యీ కేకారణమువల్లనయినా, స్టేటుమెంటు దాఖలుచేయుటకు వీలులేకపోయినదని తృప్తిగా రుజువుపరచినచో, బోర్డువారుగాని, శివిలుకోర్టువారుగాని, ఆబాకీకి పునర్జీవమివ్వవచ్చును. కాని క్రెడిటరు యీశెక్షన్‌క్రింద తీసుకొనబడిన ప్రొశీడింగ్సువిషయమై తనకు తెలిసిన రెండుమాసములలోగా యిందునుగురించి పిటీషన్ పెట్టుకొనవలయును.

కాని క్రెడిటరు బాకీని చేర్చవలసినదిగా పిటీషన్,యేకకాలమందు బోర్డులోను, శివిలుకోర్టులోను పెట్టుటకువీలులేదు. ఒకచోట పిటీషన్, అనగా బోర్డుకు పిటీషన్ పెట్టిన శివిలుకోర్టులోను, శివిలుకోర్టులో దాఖలుచేసిన తిరిగీ బోర్డులోను, పిటీషన్ పెట్టుటకు వీలులేదు.



స్టేటుమెంటు దాఖలయిన తదుపరి ప్రొశీజర్స్.

శెక్షన్ **11**: (1) పదవశెక్షన్ 1-వ సబుశెక్షను ప్రకారము, తనకురావలసిన బాకీనిగూర్చి స్టేటుమెంటు దాఖలుచేయు ప్రతిక్రెడిటరున్నూ, తన స్టేటుమెంటుతోపాటు తనబాకీని రుజువుపరచే అసలుదస్తావేజులు లెఖ్ఖపుస్తకములు వగయిరా దృష్టాంతరములు, వాటి అన్నిటికి సరియైననకళ్ళతో సహా, దాఖలుచేయవలయును.

(2) బోర్డువారు తమయెదుట దాఖలుచేసిన అసలు దస్తావేజులను, నకళ్ళనుసరిచూచి, అసళ్ళపై గుర్తువేసి, కాపీలు తమదగ్గరవుంచుకొని, అసలుదస్తావేజులు క్రెడిటరుకు యిచ్చివేయవలయును.

(3) క్రెడిటరుయొక్క స్వాధీనములోగాని, అతనికిఅందుబాటులోగాని వుండి, సబుశెక్షన్ (1) ప్రకారము హాజరుపరచవలసినను, దస్తావేజులు వగైరా దృష్టాంతరములు హాజరుపరచనిచో, సదరుబాకీనిగురించి తాను ఋణస్థునిపై వేయువ్యాజ్యములోగాని, తనవల్ల అధికారముపొంది మరిఒకరువేయు దావాలోగాని, అట్టిదస్తావేజులు వగైరాసాక్ష్యముగా దాఖలుచేసుకోబడవు. అట్టివానిని ఋణస్థునిపై సాక్ష్యముగా పరిగణించరు.

కాని బోర్డువారుగాని, కోర్టుగాని, సరియైనకారణమున్నచో, దస్తావేజులువగైరా దాఖలుచేయక తప్పిపోయిననూ, నియమితకాలము గడచిననూ, మన్నించి వాటిని దాఖలుచేయుటకు వ్యవధినివ్వవచ్చును.

**సెక్షన్ 12:** (1) బోర్డువారు, ఋణస్థుని (డెటరును), ప్రతి ఋణదాతను (క్రెడిటరును), తమ బాకీని గూర్చి తమతమ వాదనలు తెలుపవలసినదిగా కోరవలెను.

*బోర్డువారు బాకీ విషయము, లేదా మొత్తమునుగురించి, లేక, ఆస్తివిషయము వచ్చుతగాదాలను తీర్మానించు అధికారము.*

(2) బాకీవున్నదా లేదా యనిగాని, బాకీ యెంతవున్నదనిగాని, ఋణస్తుని ఆస్థి యేపాటిదనిగాని, వాదప్రతివాదములున్నచో, వుభయపార్టీలతరపు సాక్ష్యముతీసుకొని, బోర్డువారు తీర్మానించవచ్చును. అట్టితీర్పు బోర్డు "ప్రొశీడింగ్సు" లోని పార్టీలు అందరిమీదను, 'బైండింగు' అయివున్నది.

అయితే, శివిలుకోర్టులో బాకీనిగురించి పొందిన డిక్రీ, ఆబాకీమొత్తముకు సంబంధించినంతవరకు, తీర్మానమైన రుజువుగా పరిగణించబడును.

(3) బోర్డువారు, క్రెడిటర్లయొక్క షెడ్యూలు, ఋణస్థుడు లోకులకు యివ్వవలసిన బాకీలు, అతనికివున్నఆస్థి, రావలసిన బాకీలు వగైరా, షెడ్యూళ్ళు పూర్తిగా తయారుచేయవలెను.

**సెక్షన్ 13:** ఈఆక్టుక్రింద యేర్పరచబడిన రూల్సుకు లోనై ప్రతిబోర్డున్నూ, 1908 సం॥ శివిలు ప్రొశీజర్ కోడ్ ప్రకారము, శివిలుకోర్టు సాక్షి సమ్మన్లు చేయుటలోగాని, సాక్షులను, పార్టీలను, విచారించుటలోగాని, దస్తావేజులు హాజరుపరిపించుటలోగాని, యేఅధికారములు చలాయించునో, అట్టి అధికారములు యావత్తు బోర్డువారు చలాయించవచ్చును.

*సాక్షిసమ్మన్లు చేయుటకు, దస్తావేజులు హాజరుపెట్టించుకొనుటకు బోర్డుకు అధికారము.*



(2) హాజరులోవున్న యేమనిషినైనను, బోర్డువారు, అప్పటికప్పుడు యేదయినా సమాచారము చెప్పవలసినదనిగాని, అతనిస్వాధీనములోగాని, అధికారములోగాని, వున్న దస్తావేజులను హాజరుపెట్టమనిగాని. కోరవచ్చును.

**సెక్షన్ 14:** ఋణస్థుడు యివ్వవలసినబాకీల మొత్తములో నూటికి యాభై రూపాయలకు మిగిలి, అనగా సగముకన్నా యెక్కువమొత్తము రావలసిన క్రెడిటర్లుకున్నూ, ఋణస్థునికిన్ని, సెటిలుమెంటు కుదిరియే యెడల, సదరుసెటిలుమెంటును వెంటనే యెగ్రిమెంటుగావ్రాసి, క్రెడిటర్లకు యివ్వనయ్యే మొత్తము, యేతీరుగా, అవియెచట, యేఆస్తిలోనుండియిచ్చునదిన్ని, నమోదుచేసి వ్రాసుకొనవలయును. బోర్డువారికి అట్టి యెగ్రిమెంటు న్యాయముగావున్నదని తోచినచో, బోర్డువారు అట్టియెగ్రిమెంటును పార్టీలకు చదివి వినిపించి, తెలియచెప్పి, అందుపై పార్టీలున్నూ, బోర్డువారు సంతకములుచేసి, ధృవపరచవలెను. క్రెడిటర్లలో యెవరైనా పరపతిసంఘమైన యెడల, రాజీకిపూర్వమే పరపతిసంఘముల రిజిష్ట్రారువారి లిఖితపూర్వకమైన అనుమతిపొందవలెను. వారిఅనుమతిలేనిదే ఆపరపతి సంఘమునకు, సంబంధించినంతవరకు సెటిలుమెంటు చెల్లనేరదు.

*రాజీయేర్పాటు, దానిరిజిష్ట్రేషన్, దానిఫలితము.*

మరియు, ఆస్తిహామీవున్నట్టి క్రెడిటరు యెవరయినా సదరుసెటిలుమెంటుకు ఒప్పుకొననిచో, అతనుహామీ ఆస్తిపై అమలుజరుపుకొనుటకు యెట్టిఆభ్యంతరము వుండదు.

(2) 1-వ సబుశెక్షన్ ప్రకారము వ్రాయబడిన యెగ్రిమెంటు, వ్రాసినముప్పదిరోజులలోగా, 1908 సం॥పు యిండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టుప్రకారము, రూల్సువల్ల విధించబడేటట్లు, బోర్డుచైరుమెన్ గారివల్ల రిజిష్టరుచేయబడవలెను. యెగ్రిమెంటు రిజిష్టరయిన మరుక్షణమునుండి శివిలుకోర్టువారిచ్చిన డిక్రీవలె పరిగణించబడి, అమలుకూడా జరుపవచ్చును.

(3) 2-వ సబుశెక్షన్ ప్రకారము, సదరు యెగ్రిమెంటు రిజిస్ట్రేషన్‌చేయువిషయములో, 1908 సం॥పు ఇండియన్ రికిస్ట్రేషన్ ఆక్టు 88-వ శెక్షన్‌లో చెప్పబడినట్లు బోర్డుచైరుమెన్ వ్రాశీ రిజిష్టరుచేయుటకు అధికారముకలిగిన పబ్లికు ఆఫీసరై యున్నాడు.

(4) 1-వ సబుశెక్షన్ ప్రకారము యెగ్రిమెంటు అయిన తరువాత బోర్డువారుగాని, సివిలుకోర్టువారుగాని, యేదయినా బాకీని, 10-వ శెక్షన్ 3-వ సబుశెక్షన్ ప్రకారము పునహాచేర్చుకొన్నచో, ఆయెగ్రిమెంటున్నూ, అందును అనుసరించి జరిగిన యావత్తుప్రొశీడింగ్సు రద్దుఅగును. అందుమీాద, 4-వ శెక్షన్ క్రింద దాఖచేయబడినపిటీషన్, బాకీ పునహాచేర్చుకొన్న తేదీననే, దాఖలుచేసినట్టుగా భావించి, అట్టిపిటీషన్‌కుతతిమ్మా శెక్షన్లు వర్తించును.



శెక్షన్ **15**: స్కీములోచేరని ఆస్తి.

ఋణసమాధానముకై యీఆక్టునుఅనుసరించి యేర్పరచుస్కీములో, 1908 సం॥ శివిలు ప్రొశీజరుకోడ్ 60 శెక్షనుప్రకారము జప్తుచేయుటకు వీలులేదని, నిర్ణయించబడిన ఆస్తిని, చేర్చుటకు వీలులేదు. అట్టిఆస్థి ఋణస్థునికే, బాకీలతో సంబంధములేకుండా వదలివేయవలసియున్నది.

[శివిలు ప్రొశీజర్‌కోడ్ 60 శెక్షన్‌ప్రకారము యీాక్రిందవివరించిన ఆస్తి జప్తుచేయవీలులేదు:—

(ఏ) ఋణస్థుడు, ఆతనిభార్య, బిడ్డలు, వంటిపై వేసుకొనువస్తులు, వంటపాత్రలు, పక్కపరుపులు, స్వంతఆభరణములు, మతాచారప్రకారము ఆడమనిషి తీసివేయుటకు వీలులేని ఆభరణములు.

(బి) శిల్పులపనిముట్లు, ఋణస్థుడు వ్యవసాయదారయినచో, అతనివ్యవసాయపుసామాను, అతనికి జీవనోపాధికి అవసరమని కోర్టువారికితోచే, పశువులు, విత్తనములు, లేదా 61-వ శెక్షన్‌లో చెప్పబడినట్లు జప్తుచేయవీలులేదని లోకలుగవర్నమెంటు ప్రకటించు భూములలోనిపంట.

(సి) వ్యవసాయదారు తాను జిరాయితీ సంబంధమైన పనులకు వుపయోగించు యిండ్లు, కట్టడములు, వాటిని అనుకొనివున్న స్థలము.

(డి) లెఖ్ఖపుస్తకములు.

(ఇ) నష్టముకై దావావేయుహక్కు.

(యఫ్) సేనచేయుహక్కు.

(జి) పెన్షను స్టైపెండ్లు, యితర బహుమానములు, పొలిటికల్ పెన్షను.

(హెచ్) శెలవుపైనున్నప్పుడు అధికారులకు, రైల్వేవుద్యోగస్థులు వగయిరాలకు, యిచ్చు అలవెన్సు.

(ఐ) వుద్యోగము చేయుచున్నవారికి—(1) జీతము రు 40 లు అయినచో, జీతము జప్తుచేయ వీలులేదు.

(2) జీతము రు 40 లు మించి రు 80 లు మించని యెడల నలుభై రూపాయలు జప్తుచేయకూడదు

(3) ఇతరసందర్భములలో, జీతములో కొంతభాగము. (పరపతిసంఘమువారికి యివ్వవలసిన బాకీలలో పైనచెప్పిన రు 40 లు బదులు రు 20 లు అనిన్ని, రు 80 లు బదులు రు 40 లు అనిన్ని గమనించవలయును.)

(జె) సైన్యములో, నౌకలలో, పనిచేయు వారిజీతము, వారికి యిచ్చే అలవెన్సు కమీషన్ ఆఫీసర్లకు 1934-వ సం॥పు యిండియన్ నేవి డిశిప్లిన్ ఆక్టు వర్తించును.

**శెక్షన్ 16:** ఈఆక్టుప్రకారము యేర్పరచబడు, యేఋణ సమాధాన స్కీములోనయినను, అసలుకు రెండింతలకన్నా అసలుఫాయిదాలక్రింద యే క్రెడిటరుకు యిచ్చుటకు వీలులేదు. కాని, 1-వ జూన్ 1933 కు పూర్వము చేశినబాకీ

స్కీములోబాకీ క్రిందయెంతన్నా యెక్కువయివ్వ తగదు.



అయితే, ఆతేదీనాటికి యివ్వవలసిన మొత్తముకు రెండురెట్లకు మించి క్రెడిటరుకు యిచ్చుటకు వీలులేదు.

**శెక్షన్ 17:** 14-వ శెక్షన్ (1) సబు శెక్షన్ ప్రకారము, 4-వ శెక్షన్ క్రింద పిటీషన్ దాఖలయిన పన్నెండు మాసములలోగా సెటిల్‌మెంటు కుదరనియెడల, బోర్డువారు పిటీషన్ త్రోసివేయవలయును.

పిటీషన్ త్రోసివేయుట

**శెక్షన్ 18:** (1) 4-వ శెక్షన్ ప్రకారము దాఖలుకాబడిన పిటీషన్ విచారణకాలమందు, ఋణస్థుడుచేయు సబబైనసంధికి క్రెడిటరు అంగీకరించనిచో, బోర్డువారికి ఋణస్థుడుచెప్పిన యేర్పాటు సరియైనదని, సహేతుకరమని, క్రెడిటరు ఒప్పుకొనవలసినదని, తోచినయెడల, ఋణస్థునికి, రూల్సుప్రకారము నియమించబడు నమోనాలో, ఆక్రెడిటరు బాకీకి సంబంధించునంతవరకు, సర్టిఫికేట్టు యివ్వవలెను.

కొన్ని బాకీలకు సర్టిఫికేట్లు ఇచ్చుట.

బోర్డువారు, ఋణస్థుడుచెప్పు యేర్పాటు సరియైనదగునాకాదా యని తీర్మానించుటలో, యీక్రిందివిషయములు గమనించవచ్చును:—

(I) ఆయాప్రాంతములలోని భూముల, పంటలయొక్క ధరలలో హెచ్చుతగ్గులు.

(II) వస్తుతహః ఋణస్థునికి ముట్టినప్రతిఫలము.

(III) వడ్డీరేటులోని సబబు, బేసబబు.

(IV) బాకీయిచ్చుటలో,కఠినమైనషరతులున్న యెడల, అవి.

(V) ఆబాకీలో కొంతగాని, అంతగాని తీర్చుటకు యెన్నడయినా క్రెడిటరుతోగాని, డెటరుతోగాని,సంధిజరిగిన, ఆయేర్పాట్లు, వాటి షరతులు.

(VI) యింకాబోర్డువారికి యుక్తమనితోచిన యితర హాంశములు.

కోర్టువారు ఖర్చులు, వడ్డీ తీసివేయు అధికారము.

(2) పై చెప్పబడిన 1-వ సబుశెక్షన్ ప్రకారము సర్టిఫికెట్టు యిచ్చినబాకీనిగురించి, యెవరయినా క్రెడిటరుబాకీరాబట్టుకొనుటకై,శివిలుకోర్టులో దావావేశినయెడల, కోర్టువారు యితరచట్టములలో యెట్లున్నను, వాటికి ఖర్చులుగాని, సర్టిఫికెట్టు యిచ్చినతేదీనాటికి యివ్వవలసిన అసలుపై నూటికి సాలుకు ఆరురూపాయలకుమించి వడ్డీగాని, యివ్వకూడదు.

(3) 14-వ శెక్షన్ 2-వ సబుశెక్షన్ ప్రకారము యెగ్రిమెంటు రిజిష్టరయినపిదప, హామిలేనటువంటి క్రెడిటరు (సర్టిఫికెట్టు యిచ్చినపిదప పెట్టుబడిపెట్టిన ఋణదాతతప్ప), 1-వ సబుశెక్షన్ ప్రకారము యివ్వబడిన సర్టిఫికెట్టులోచేరిన బాకీ రాబట్టుకొనుటకు దావావేసినయెడలగాని, సర్టిఫికెట్టుయిచ్చిన దరిమిలా బాకీరాబట్టుకొనుటకు దావా వేసినయెడలగాని, 1908 సం॥పు శివిలుప్రొశీజరు కోడ్‌లో యెట్లున్నను, యెగ్రి



మెంటులో వుదహరించిన ఆస్తిపై, అందులో యేర్పరచబడిన రేట్లప్రకారము అందులో ఉదహరించిన బాకీలు చెల్లునంత వరకు, అమలుజరుపవీలు లేదు.

శెక్షన్ **19**: శివిలుకోర్టువారు పట్టవీలులేని,

(ఎ) దావాలు:—

**శివిలుదావాలు యెపుడుచెల్లవు.**

(1) బోర్టువారియెదుట పెండింగులోవున్న విషయమునుగురించిగాని, లేక,

(2) యీచట్టముక్రింద యేర్పరచబడిన యెగ్రిమెంటు చెల్లతగునా,ప్రొశీజర్ సరియైనదా,అనివిచారించుటకుగాని, లేక,

(3) 14-వ శెక్షన్ (2) సబుశెక్షన్ ప్రకారము డెటరు (ఋణస్థుడు) ఒప్పుకొని రిజిష్టరుఅయిన యెగ్రిమెంటులో పూర్తిగాగాని, కొంతగాని, చెల్లించవలసినదిగా నిర్ణయించబడిన బాకీని రాబట్టుకొనుటకు వేయబడినదావా, లేక,

(4) 10-వ శెక్షన్ (3) సబుశెక్షన్ ప్రకారము పునర్జీవ మొనర్చిన బాకీతప్ప, సదరుశెక్షన్ (2) సబుశెక్షన్ ప్రకారము తీర్చబడినట్టు యెంచబడే బాకీనిగురించి దావా, లేక,

(బి) ఈఆక్టులో 18-వ శెక్షన్ 3-న సబుశెక్షన్ క్రింద అమలు ఆపుదలచేసిన డిక్రీనిగురించి, శివిలుకోర్టులో వారంటు అమలు దరఖాస్తు.

**అన్యాక్రాంతములు రద్దుచేయుట.**

శెక్షన్ **20:** బోర్డులో 4-వ శెక్షన్ ప్రకారము పిటీషన్ దాఖలయినతరువాత, యెగ్రిమెంటు రిజిష్టరయి దానిని పూర్తిగానెరవేర్చువరకు, బాకీదారు క్రెడిటర్లను ముంచవలెననిగాని, కాలయాపన చేయవలెననిగాని, చేసే ప్రతిఅన్యాక్రాంతమును, అందువల్ల నష్టపడు క్రెడిటరు పిటీషన్ పెట్టినచో, బోర్డువారు రద్దుచేయవచ్చును.

**బోర్డువారి అనుమతిపొంది చేయుఅన్యాక్రాంతములు చెల్లును.**

శెక్షన్ **21:** బోర్డువారి శాంక్షన్ పొంది, 14-వ శెక్షన్ అనుసరించి యేర్పరచిన యెగ్రిమెంటును నిర్వహించవలెనని, సరియైనధరకు భూమినిఅమ్మినట్టయితే, 1909వ సం॥పు ప్రెసిడెన్సీటవున్సు యిన్‌సాల్వెన్సీఆక్టుక్రిందగాని, 1920సం॥పు ప్రొవిన్సియల్ యిన్‌సాల్వెన్సీ ఆక్టుక్రిందగాని, ఫ్రాడ్యులెంటు ప్రిఫరెన్సుగా యెంచుటకుగాని, వాటిని 1882 సం॥పు ట్రాన్‌స్ఫరు ఆఫ్‌ప్రాపర్టీ ఆక్టు 53-ప శెక్షన్ క్రింద రద్దుపరచుటకుగాని, వీలులేదు.

**అప్పీలు, రివిజన్ లేవు.**

శెక్షన్ **22:** బోర్డువారు ప్యాసుచేసిన యేవుత్తర్వు పైనను యెట్టిఅప్పీలుగాని, రివిజన్‌గాని లేదు.

**ఆర్డరు రివ్యూ చేయుట,**

శెక్షన్ **23:** బోర్డువారు ప్యాసుచేసిన ఆర్డరు, అందులో జోక్యమున్నవారెవరైనను, ఆర్డరుప్యాసుచేసిన 90 రోజులలోగా పిటీషన్ పెట్టినట్లయినను, లేదా,తమంతటతామే రివ్యూచేసి, తమకుయుక్త



మనితోచిన వుత్తర్వు యివ్వవచ్చును. కాని ఆర్డరుమార్చుట, లేదా, రద్దుచేయుటకు పూర్వము,అందులో జోక్యమున్న పార్టీలకు నోటీసుచేసి, ఆఆర్డరు చెల్లతగినదని కారణములు తెలుపుకొనుటకు అవకాశము యివ్వవలెను.

**పార్టీలు హాజరగుపద్ధతి.**

శెక్షన్ **24:** బోర్డువారియెదుటజరుగు, యేప్రొశీడింగ్సులోనైనను, పార్టీ స్వయముగాగాని, బోర్డువారి అనుమతిపొంది ప్లీడరుద్వారాగాని, లిఖితరూపముగా అధికారముపొందిన యేజంటుద్వారాగాని, హాజరుకావచ్చును.

**స్టేఆర్డరు.**

శెక్షన్ **25:** బోర్డువారికి 4-వ శెక్షన్ ప్రకారము పిటీషన్ దాఖలుచేసుకొన్నయెడల, అందులో వుదహరించిన ఋణముల విషయమై, లోగడ దాఖలై పెండింగులో వున్నదావాలుగాని, తత్సంబంధమైన ప్రొశీడింగ్సుగాని,బోర్డులో దాఖలయిన పిటీషన్ త్రోసివేయునంతవరకు స్టే చేయవలెను.

**గవర్నమెంటు బాకీలవిషయమై రిపోర్టు.**

శెక్షన్ **26:** 4-వ శెక్షన్ ప్రకారము దాఖలుకాబడిన పిటీషన్ విచారణకాలములోను,గవర్నమెంటువారికి 1884 సం॥ అగ్రికల్చరల్ లోన్సు ఆక్టుక్రిందగాని, 1883 సం॥ ల్యాండుయింప్రూవుమెంటు ఆక్టుక్రిందగాని, యింకొకవిధముగాగాని, బాకీవున్నట్టు తేలినచో, కలెక్టరుకు బోర్డువారు రిపోర్టుచేయవలెను.

**శెక్షన్ 27:** (1) బోర్డువారి యెదుట ప్రొశీడింగ్సులో చేరిన బాకీ రాబట్టుకొనుటకై, శివిలుకోర్టులో దావా వేయుటకు, లిమిటేషన్ లెఖ్ఖ కట్టుటలో, బోర్డులో ప్రొశీడింగ్సు పెండింగుగావున్న కాలమున్నూ, బోర్డువారి ఆర్డరుకు పబ్లీకు నకలుపొందుటకు పట్టుకాలమున్నూ, మినహాయించవలెను.

లిమిటేషన్.

(2) బోర్డుయెదుట ఈఆక్టుక్రింద ప్రొశీడింగ్సు పెండింగుగా వున్నకాలమున్నూ, యెగ్రిమెంటుప్రకారము అన్ని బాకీలు తీర్చుటకునిర్ణయించబడినకాలమున్నూ, బాకీలు రాబట్టుకొనుటకు శివిలుకోర్టులో వేసేదావాలలోగాని,తత్సంబంధమైనప్రొశీడింగ్సు లోగాని, 1908 సం॥ శివిలు ప్రొశీజరుకోడ్ 48 శెక్షన్ క్రిందను, లేక, 1908 సం॥ ఇండియన్ లిమిటేషన్ ఆక్టుక్రిందను, లెఖ్ఖ కట్టుటలో మినహాయించవలెను.

**శెక్షన్ 28:** బోర్డుమెంబర్లు యిండియన్ పీనలుకోడ్‌లో వుదహరింపబడిన "పబ్లీకుసర్వెంట్సు" లో చేరెదరు.

పబ్లీకు సర్వెంట్సు.

**శెక్షన్ 29:** (1) ఈఆక్టును అమలులోపెట్టుటకు, లోకలు గవర్నమెంటువారు, ఆక్టుకు భిన్నముగా లేకుండా, అవసరమైనరూల్సు యేర్పాటు చేయవచ్చును.

గవర్నమెంటువారు రూల్సుయేర్పరచు అధికారము.

(2) వారు వేటివేటికి రూల్సు యేర్పరచవచ్చుననగా:-

(ఎ) యీ చట్టములో స్పష్టముగాగాని, సిబిడీకృతముగాగాని, చెప్పబడ్డ అన్నివిధులు నెరవేర్చుటకున్నూ,



(బి) బోర్డువారి ప్రొశీజరుగురించిన్నీ,

(సి) యీచట్టముక్రింద జరుపేపనులకు అయ్యేఖర్చులను గురించి, వాటిని,యెవరు,యేతీరున, భరించవలసినది తెలుపుటకున్నూ;

(డి) బోర్డువారు వుంచవలసిన రికార్డు, వారు పంపవలసిన రిటర్లును, గురించిన్నీ,

(యి) బోర్డు చైరుమెన్‌కు మెంబర్లకు యివ్వవలసిన అలవెన్సులను గురించిన్నీ,

(యఫ్) బోర్డువారు, పార్టీలకు, సాక్షులకు సమ్మన్లు చేయుట గురించిన్నీ, 13-వ శెక్షన్ ప్రకారము దస్తావేజులను హాజరుపెట్టుట గురించిన్నీ, సాక్షుల భత్యముల గురించిన్నీ, మరియు,

(జి) 14-వ శెక్షన్ 2-వ సబుశెక్షన్‌క్రింద యెగ్రిమెంటు రిజష్టరు కావలసిన ప్రదేశము, పద్ధతి, నిర్ణయించుటకున్నూ,

(3) ఈ చట్టముక్రింద యేర్పరచు రూల్సును ముందుగా ప్రచురింపవలెను.

(4) లోకలుగవర్నమెంటువారు, రూల్సు యేర్పాటు చేయుటలో, రూల్సుకు భిన్నముగా వర్తించిన యాభై రూపాయలు జరిమానా విధించబడుననిన్నీ, రూల్సుకు భిన్నముగా వర్తించునంతకాలముకూడా, రోజుకు పది రూపాయలకు మించకుండా,రూల్సుప్రకారము జరుపునంతవరకు జరిమానా వేయుటకు అధికారము యివ్వవచ్చును.

# రూల్సు.

మద్రాసు గవర్నమెంటువారు జి. ఓ. నెం 3692–ది 17–12–1936 ప్రకారము, ఋణసమాధాన చట్టముక్రింద యీ దిగువ వివరించిన రూల్సును యేర్పరచినారు:—

## ప్రకటన I.

ఋణసమాధానచట్టము 1-వ శెక్షన్ (3) సబుశెక్షన్ లో చెప్పినట్లు, యీచట్టము ది 1–1–1937 నుండి అమలులోనికి వచ్చునట్లు, గవర్నరుయిన్‌కవున్సిలు తీర్మానించినారు.

## ప్రకటన II.

మద్రాసు ఋణసమాధానచట్టము 29-వ శెక్షన్ ప్రకారము లోకలుగవర్నమెంటువారికిగల అధికారము ననుసరించి, గవర్నరు యిన్ కవున్సిలు యేర్పరచినరూల్సు యేవనగా:—

## రూల్సు.

1 (1) ఈరూల్సును, "మద్రాసు ఋణసమాధానపు రూల్సు 1937", అని పిలచెదరు.

(2) ఇవి 1–1–37 నుండి అమలులోనికివచ్చును.

2 ఈరూల్సులో—

(ఏ) 'ఆక్టు' అనగా 1936 సం॥ ఋణసమాధానపు చట్టము, (1936 సం॥ పు పదకొండవ చట్టము) అని అర్థము.



(బీ) 'బోర్డు' చట్టముక్రింద యేర్పరచబడిన బోర్డు.

(సి) 'కలెక్టరు', అనగా బోర్డువున్న ప్రదేశములోని జిల్లా కలెక్టరు.

(డి) 'శెక్షన్', అనగా యీ చట్టములోని శెక్షన్.

3 (1) బోర్డువారి మీటింగులలో పని జరుపుటకు 'కోరం' కు, హీనము యిద్దరు మెంబర్లు వుండవలెను. వారిలో, ఒకరు చైరుమెన్ అయి వుండవలెను.

(2) బోర్డుమీటింగులన్నిటిలో చైరుమెన్ అగ్రాసనాధిపత్యము వహించి పనిజరుపవలెను.

4 (1) బోర్డుచైరుమెన్‌గాక, బోర్డులోని మెంబర్లు యెవరయినను, బోర్డువారి యెదుటవున్న పిటీషన్‌లో పార్టీ అయినను, లేదా, వారికి స్వయముగా జోక్యమున్నను, ఆపిటీషన్ పరిష్కారముచేయుటలో వారు పాల్గొన వీలులేదు.

(2) బోర్డుచైరుమెన్, పిటీషన్‌లో పార్టీ అయినను, లేక ఆయనకు స్వయముగా జోక్యమున్నను, ఆజిల్లాకు ఒకబోర్డు అయినచో, కలెక్టరుద్వారా రివిన్యూబోర్డువారికి రిపోర్టు చేయవలెను లేక, ఆజిల్లాలో రెండుబోర్డులు వున్నట్లయితే, కలెక్టరుకు రిపోర్టుచేయవలెను. అందుపై కలెక్టరుగారుగాని, రివిన్యూబోర్డువారుగాని, సదరుపిటీషన్ యింకొకబోర్డుకు ట్రాన్సుఫరుచేయవచ్చును.

5 (1) బోర్డుచైరుమెన్ వుద్యోగస్థుడయినట్లయితే, ఆయన హెడ్ క్వార్టర్సు ఎచటనో, అచటనే, బోర్డు హెడ్ క్వార్టర్సుయేర్ప

రచవలెను; బోర్డుచైరుమెన్ నాన్ అఫిషియల్ అయినట్లయితే, రివిన్యూబోర్డువారు హెడ్‌క్వార్టర్సు నియమించవలయును.

(2) బోర్డువారు సాధారణముగా పనిని హెడ్‌క్వార్టర్సులో చేయవలెను. కాని బోర్డుచైరుమెన్ యితరప్రదేశముకూడా నిర్ణయించవచ్చును. చైరుమెన్‌గారు ప్రతిమీటింగుకు టైము నిర్ణయించవలెను. స్థలము, టైము, నిర్ణయించుటలో బోర్డువారియొక్క, పార్టీలయొక్క సౌకర్యము గమనించవలెను.

(3) బోర్డువారు అవసరమనితోచినపుడు వాయిదాలు వేయవచ్చును.

6. 4-వ శెక్షన్ క్రింద చేయుదరఖాస్తులు, 8, 10 శెక్షన్ల క్రింద నోటీసులు, 18-వ శెక్షన్ క్రింద సర్టిఫికెట్లు 1-వ అనుబంధములోని నమోనాలలో వుండవలెను.

7. బోర్డువారికి యీచట్టముక్రింద దాఖలుచేయుప్రతిపిటీషన్, దరఖాస్తుదారు స్వయముగాగాని, లిఖితపూర్వకమైన అధికారముపొందిన యేజంటుద్వారాగాని, ఆఫీసుటైములో బోర్డుచైరుమెన్‌గారిదగ్గరను, వారులేనిసమయములో, వారివలన నియమించబడిన యితరమనిషిదగ్గర, దాఖలుచేయవలయును.



8. ఒకేఋణస్థునిని ఋణములు తీర్మానించుటకై, ఒకబోర్డుకన్నా యెక్కువబోర్డులలో పిటీషన్‌లు దాఖలుకాబడినచో, అవివేరువేరుజిల్లాలలోనయినచో, రివిన్యూబోర్డువారును, ఒకజిల్లాలోనయినచో కలెక్టరుగారున్నూ, సౌకర్యము కనిపెట్టి ఒకబోర్డుకే అన్నిపిటీషన్‌లు ట్రాన్సుఫరు చేయవలయును.

ట్రాన్సుఫరుపిటీషన్ రివిన్యూబోర్డులోగాని, కలెక్టరుదగ్గరగాని, పెండింగులో వున్నంతకాలము, ఆపిటీషన్‌లలో యెట్టిచర్య జరుపరాదు.

9. 4-వ శెక్షన్ క్రింద దాఖలుచేయు ప్రతిపిటీషన్‌కు ముప్పావలా కిమ్మతుగల కోర్టుఫీజు చీటి అంటించవలయును.

10. బోర్డువారియెదుట జరుగు యావత్తు ప్రొశీడింగ్సు ఇంగ్లీషులో వుండవలెను.

11. ఈచట్టముక్రిందజరుపు యేవిచారణలోనైనను, బోర్డువారు పార్టీలనుగాని, కేసువిషయమై తెలిసిన మరియెవరినైనను, వాగ్రూపకముగా విచారించవచ్చును. దాని పరిపోర్టును, బోర్డుచైరుమెన్‌గారు లిఖితరూపకముగా వ్రాయవలెను.

బోర్డువారివలన విచారించబడు పార్టీగాని, సాక్షిగాని తనను క్రిమినలు ప్రాశిక్యూషన్‌కు లోబరచునట్టిగాని, తాను కోలుపోవునట్టిగాని, ప్రశ్నలనుతప్ప, అన్నిప్రశ్నలకు నిజమయిన జవాబుచెప్ప బద్ధుడైయున్నాడు.

12. పార్టీలు వ్రాయించి దాఖలుచేయు స్టేటుమెంట్లు, వారిని, సాక్షులను, విచారించి వ్రాసినపరిపోర్టున్ను, రికార్డులో వుంచవలెను.

13. బోర్డువారిచ్చు అన్నిసర్టిఫికెట్లమీదను, బోర్డుచెర్‌మెన్ సంతకముచేశి, తేదివేసి, అందుపై బోర్డువారి సీలును వేయవలయును.

14. 10-వ శెక్షన్ 1-వ సబుశెక్షన్ ప్రకారము జారీచేయు నోటీసు నకలు తెలిసినంతవరకు ప్రతిక్రెడిటరుమీదను జారీచేయవలెను. మరియు, అట్టినకలు కలెక్టరుకచ్చేరిలో నోటీసుబోర్డుపైన, ఋణస్థుని ఆస్తియేతాలూకాలోవున్నదో అట్టితాలూకాకచ్చేరిలోనినోటీసుబోర్డుపైనఅంటించవలెను.

ఒకనకలును, ఋణస్థుడు సాధారణముగా కాపురముండు గ్రామములోను, ఋణస్థుని స్తిరాస్తివుండు గ్రామములోను, బహిరంగమయిన ప్రదేశములో అంటించవలెను.

15. ఈచట్టముక్రింద జారీచేయు ప్రతిసమ్మను, లిఖితరూపముగా నుండవలెను. సమ్మను జారీకాబడుమనిషి, యెచట, యేవేళకు, హాజరుకావలసినది, సాక్ష్యమిచ్చుటకా, దస్తావేజులు దాఖలుచేయుటకా, లేదారెంటికయినది, స్పష్టముగా సమ్మనులో వివరించవలెను.

16. దస్తావేజులు హాజరుపెట్టవలసినదిగా సమ్మనుచేయబడినమనిషి, తాను స్వయముగా హాజరుకాకున్నను,



యింకెవరిద్వారానైన ఆదస్తావేజుల పంపినచో, సమ్మను ప్రకారము జరిపినవాడగుచున్నాడు.

17. (1) ఈచట్టముక్రింద సమ్మన్లు జారీచేయుట యెట్లనగా—

(ఎ) అట్టిమనుజునికి సమ్మనుయిచ్చుటవల్లగాని, తీసికోవలసినదని కోరుటవల్లగాని,

(బి) ఆమనిషి కనుపించనిచో, అతను చిట్టచివర కాపురమున్న, లేక వ్యాపారముచేయుచున్న, స్థలములో నోటీసు వదలివేయుటవల్లగాని, అతని కుటుంబములో వయస్సువచ్చినవానికి యిచ్చుటవల్లగాని, లేక అతనివల్ల అధికారముపొందిన యేజంటుకు యివ్వడమువల్ల: లేక,

(శి) అతని అడ్రసు,బోర్డువారికి తెలిసియున్న, రిజిష్టరుపోస్టు ద్వారా పంపుటమూలముగా, లేదా,

(డి) పై చెప్పినపద్ధతులు యేవి సాధ్యముకానప్పుడు, అతడు చిట్టచివర కాపురమున్నచోటగాని, వ్యాపారముచేయు చోటగాని, బహిరంగముగా అంటించుటవలన,

(2) జారీచేయు అధికారి, సమ్మనుయొక్క నకలును, అందు సంబంధించిన మనిషికి స్వయముగాగాని, అతని యేజంటు ద్వారాగాని, అతనితరఫున మరియొకరికిగాని, జారీచేసిన యెడల, లేదా, తీసుకొనమని కోరినయెడల, కోరబడిన మనిషివల్ల అసలుసమ్మనులో జారీవిషయమై వప్పుకొనుచూ, సంతకము చేయించుకోవలెను.

(3) జారీచేయు అధికారి, సమ్మన్లు జారీచేయునప్పుడు అసలు సమ్మనుపై, లేదా అనుబంధముపై, యే తేదీన, యెప్పుడు, యేరీతిగా జారీఅయినదిన్నీ, జారీకాబడినమనిషిని గుర్తించిన వారెవరయినావున్న, వారిపేరు, విలాసము, లేదా యెచట వుండునది, లేక, వ్యాపారముచేయునది, యెండార్సు చేయవలయును.

(4) బోర్డువారిసమ్మన్లు రివిన్యూడిపార్టుమెంటు ద్వారా జారీకావలయును.

18. సాక్ష్యము యివ్వవలసినట్టి మనిషి, అస్వాస్థ్యమువల్ల, లేక బలహీనతవల్ల బోర్డువారియెదుట హాజరగుటకు వీలులేనియెడల, లేక హోదానుబట్టి, లేదా స్త్రీయగుటచే బోర్డువారియెదుట హాజరగుటకు వీలుపడనిచో, బోర్డువారు స్వయముగాగాని, సాక్షి పిటీషన్ పై గాని, ఆతను స్వయముగా హాజరు కానవసరములేదని, అతనిని విచారించుటకు ఎవరినైనా నియమించవచ్చును.

19. హాజరుకావలసిన మనిషి, పబ్లికు ఆఫీసరు, లేదా రైల్వే వుద్యోగి, లేక, లోకలుబోర్డులో వుద్యోగస్తుడయినట్లయితే, సమ్మన్లు పంపు ఆఫీసరుకు సౌకర్యమని తోచిన, రిజిష్టరు పోస్టుద్వారా తిరుగు రశీదుతోసహా, ఆడిపార్టుమెంటు పెద్ద ద్వారా, ఒకనకలుతోపాటు, సమ్మను పంపవచ్చును.

20. (1) సాక్షి వాఙ్మూలము యిచ్చుటకుగాని, దస్తావేజులు, హాజరుపరచుటకుగాని, సమ్మనుచేయవలసినదని కోరు



ప్రతిపార్టీ బోర్డులో యేమిచెల్లించవలెననగా—(ఎ) శివిలు రూల్సు ఆఫ్ ప్రాక్టీసుప్రకారము, సర్క్యులర్ ఆర్డర్సు ప్రకారము, కోర్టుఫీజు చీట్లు, ప్రాశెస్సు ఫీజు. మరియూ,

(బి) డిటో ప్రకారము, రానుపోను ఖర్చులు, భత్యముక్రింద రొఖ్ఖము.

(2) సమ్మనుకు పిటీషన్ పెట్టిన పదిహేను రోజులలోగా పై చెప్పినట్లు చెల్లించనిచో, పిటీషన్ త్రోసివేయవలెను. కాని, అదిలగాయతు ముప్పదిరోజులలోగా, డిస్మిసల్ ఆర్డరు రద్దుపరచమని పిటీషన్ పెట్టుకొనినచో, బోర్డువారికి యుక్తమని తోచిన, పిటీషన్ రెస్టోరుచేసి, పరిష్కారముచేయవచ్చును.

(3) బోర్డువారు, పార్టీ కోరినమీదటగాక, తమంతటతాము సాక్షికి సమ్మనుచేసి పిలిపించినయెడల, ఆసాక్షికి యివ్వవలసిన భత్యమునుగూర్చి, వారికి యుక్తమనితోచినప్రకారము, యేపార్టీ, లేక పార్టీలు, యెంతకట్టవలసినది ఉత్తర్వు యివ్వవచ్చును.

21. (1) 14-వ శెక్షన్ (2) సబు శెక్షన్ క్రింద తయారుచేయు యెగ్రిమెంటుకు, స్టాంపుడ్యూటీ, ఋణస్థుడు చెల్లించవలెను.

(2) యెగ్రిమెంటు రిజిష్టరుచేయుటకగు ఖర్చులు, క్రెడిటర్లు, తమకు ఆయెగ్రిమెంటుక్రింద రానున్న మొత్తముల మెంబడి, దామాషాగా, భరించవలెను. అందు కెవరయినా క్రెడి

టరు తప్పిపోయినచో, ఆమొత్తము ల్యాండ్ రివిన్యూ బాకీమాదిరి వసూలుచేయబడును.

22. నకలుదరఖాస్తు చైరుమెన్‌గారికి దాఖలుచేయవలయును. బోర్డుస్టాండింగు ఆర్డరు నెం. 173 ప్రకారము నకళ్ళు మంజూరుచేయవలెను.

23. (1) బోర్డువారు యీక్రిందిరిజిష్టర్లు, పుస్తకములు, వుంచవలెను.

(ఎ) పిటీషన్ల రిజిష్టరు.

(బి) సర్టిఫికెట్ల రిజిష్టరు.

(సి) (1) ప్రాశెస్సు రిజిష్టరు.

(2) ప్రాశెస్సుసర్వర్ల నామినలు రిజిష్టరు.

(డి) భత్యాఖర్చు రిజిష్టరు.

(ఇ) నకళ్ళ దరఖాస్తుల రిజిష్టరు.

(యఫ్) రశీదుబుక్కు (కవుంటరుఫాయిల్‌తోసహా)

(జి) కంటింజెంటు ఖర్చుల రిజిష్టరు.

(హెచ్) కాష్‌బుక్కు.

(ఐ) రెమిటెన్సు రిజిష్టరు.

ఈపుస్తకములు, రిజిష్టర్లు, రెండవ అనుబంధములోని నమోనాలలో వుండవలయును.



(2) ప్రతియింగ్లీషు సంవత్సరాంతమున, 1-వ సబురూలులో చెప్పబడిన పుస్తకములు, పెండింగులోవున్న కేసులను కొత్తరిజిష్టరులో యెత్తివ్రాసి, (ఎ) బోర్డు, జిల్లా హెడ్ క్వార్టర్సులోవున్న కలెక్టరుకు, (బి) యితరచోట్ల, బోర్డు వున్నతావులోని డిప్యూటీకలెక్టరు కచ్చేరికి పంపవలెను.

(3) వాటిని యెంతకాలమువరకు వుంచెదరంటే—

(ఎ) రిజిష్టర్లు, పుస్తకములు—6 సం॥లు;

(బి) కేసుల తాలూకు రికార్డులు (1) పిటీషన్ 9-వ శెక్షన్ క్రింద త్రోసివేశిన— 2 సం॥లు; (2) 17-వ శెక్షన్ క్రింద కొట్టివేసిన— 2 సం॥ లు; (3) 18-వ శెక్షన్ 1-వ సబు శెక్షన్ ప్రకారము సర్టిఫికెట్లు యిచ్చిన— 20 సం॥లు; మరియు, (4) యొగ్రిమెంటు కుదిరిన కేసులలో ఆఖరుకిస్తీ చెల్లించిన లగాయతు—3 సం॥లు.

24. ప్రతిబోర్డు, కలెక్టరుద్వారా, రివిన్యూబోర్డువారికి 1-వ అనుబంధము 6-వ ఫారములో, నెలసరిలెఖ్ఖ పంపవలయును.

25. ప్రతి సంవత్సరము 1-వ ఆగష్టుకు పూర్వము, ప్రతి బోర్డును, రివిన్యూబోర్డువారికి జిల్లాకలెక్టరుద్వారా, క్రిందటి ఫసలీలో చట్టము యేరీతిగా పనిచేసినది రిపోర్టు పంపవలెను. ఆరిపోర్టు యేమిసూచించవలెనన,— (1) పని అభివృద్ధి, తత్ఫలితము; (2) చట్టము అమలులోని కష్టములు; (3) యీ చట్టములోగాని రూల్సులోగాని యేద

యినా సవరణలు అవసరమా అనిన్నీ (4) రివిన్యూబోర్డు వారు నియమించే యితర లెఖ్ఖలు, సరిజాయిషీ.

26. బోర్డు చైరుమెన్కు, మెంబర్లకు బోర్డుపనిమీద ప్రయాణము చేయునపుడు యిచ్చు అలవెన్సు—

రైలు ప్రయాణము-1 సెకండుక్లాసు, 1 మూడవక్లాసు.
రోడ్డుప్రయాణము-మైలుకు పావలా.

మకాంలో ఆగిన డైలీ అలవెన్సు-రోజు 1-కి రు 3-8-0.
అలవెన్సులు, స్పెషలు పే, అలవెన్సుల మాన్యుయల్ 3-వ భాగములో చెప్పిన రూల్సుకు లోబడివుండవలెను.

27. చైరుమెన్గాని, బోర్డు మెంబరుగాని, వుద్యోగస్థుడయిన యెడల, అతనికి వుద్యోగరీత్యా రానగు అలవెన్సు వగయిరాలకు అర్హుడయివుండును.

28. చైరుమెన్, మెంబర్ల, టి. యె. బిల్సును, కవుంటరుసైను చేయుటకు కలెక్టరుకు అధికారముకలదు.

29. లోకలుగవర్నమెంటు, ప్రతిబోర్డుకు, కావలసిన ఉద్యోగస్తులను, చిన్న నవుకర్లను యేర్పరచి, వారి జీతములు, వుద్యోగపు షరతులు నిర్ణయించవచ్చును.

30. పరిపాలనవిషయము లన్నిటిలో, బోర్డువారు కలెక్టరుకు, కలెక్టరు రివిన్యూబోర్డువారికి, లోకలు గవర్నమెంటుకు లోబడి యుండవలెను. సాధారణముగా, కలెక్టరుకు బోర్డు వుద్యోగస్తులనియమించుటకు, శిక్షించుటకు అధికారము



కలదు. రివిన్యూబోర్డువారి అనుమతిపై, అప్పాయింటుమెంటువిషయంమినహా, అట్టిఅధికారము బోర్డుచైరుమెన్కు యివ్వవచ్చును. కొద్దినవుకర్ల అప్పాయింటుమెంటు, శిక్షించుట, అధికారము బోర్డుచైరుమెన్కు వున్నవి.

31. బోర్డురికార్డును, కలెక్టరు, కనీసము యేడాదికి ఒకమారైనను, తనిఖీచేయవలెను. ఆయనకు అవసరమని తోచిన యెక్కువసార్లు చేయవచ్చును. తనిఖీచేసి రిపోర్టునురివిన్యూ బోర్డువారికి పంపవలయును.

32. ఏకేసులోనైనను, క్రెడిటరుగాని, డెటరుగాని, మైనరు, లేక మతిస్థిమితము లేనివాడైనచో, 1908 సం॥ శివిలు ప్రొశీజర్ కోడ్ ఆర్డరు 32 లో చెప్పబడినప్రకారము చర్య జరుపవలెను.

## అనుబంధము I.

### I. నమోనా (రూ. 6, 24)

మద్రాసు ఋణసమాధాన చట్టము 4 (1) శెక్షన్ ప్రకారము డెటరు దాఖలుచేయవలసిన పిటీషన్:—

ఋణసమాధాన బోర్డువారికి.
మ॥రా॥రా॥ శ్రీ

... ... ...తాలూకా... ... ...జిల్లా మద్రాసు ఋణసమాధానచట్టము శె. 4 (1) ప్రకారము నేను ... ... తండ్రిపేరు ... ... ...కులము... ... ...కాపురము ... ... తాలూకా ... ... ...ఋణముల తీర్మానము నిమిత్తము పిటీషన్ దాఖలు చేసుకొనుచున్నాను.

2. నేను లోకులకు యివ్వవలసినట్టి బాకీలు యేవనగా:—

| క్రెడిటరు పేరు అతని పూర్తి విలాసము (1) | బాకీ మొత్తము. (2) | బాకీవివరము, తేదీ, వడ్డి రేటు, హామీవగైరా యితరవివరములు. (3) |
| --- | --- | --- |
| | | |
| మొత్తము. | | |

3. పై చెప్పిన బాకీలు నేను తీర్చజాలనని యిందుమూలముగా తెలియపరచుకొనుచున్నాను. నేను యీ విషయమై మరి ఒక బోర్డులో పిటీషన్ పెట్టియుండలేదు.

4. నాకు వుండుకున్న ఆస్థి, నాకు రావలసినట్టి బాకీలు, ఈ క్రింద వివరించినాను:—

(1) స్థిరాస్థి:—

| ఆస్థివివరము వాటి హద్దులు. | గ్రామము, సర్వే నెంబర్లు. | భూమి వివరము ఇనాం, శేరి వగైరా. | పన్ను యెంత. | దానిపై వచ్చు అయివజు. | మార్కెటు రేటు అనగా ఆస్థి ధర. | తాకట్టు వగయిరాలు వున్నవా. | రిమార్కు. |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| భూములు యిండ్లు | | | | | | | |



(2) చరాస్థి, నగదుతోసహా:—

| వివరము. | యెచటవున్నది. | కిమ్మతు. | తాకట్టు, చార్జి యేమైనా వున్నవా? |
| --- | --- | --- | --- |

(3) రావలసినవి:—

| యివ్వవలసినవారి పేరు, చిరునామా. | మొత్తం. | బాకీతప్పీళ్ళు తేదీవడ్డీరేటు వగైరా. | దస్తావేజుస్వభావము అదియెచట వున్నది. |
| --- | --- | --- | --- |

.....................................................

పిటీషనరు సంతకము.

ఈ పిటీషన్‌లో పేరాలలోని సంగతులు నాకు స్వయముగా తెలిసినంతవరకు నిజములనిన్నీ, పేరాలలో సంగతులు విచారణమీదట నిజమని నమ్మినానని దృఢముగా తెలుపుచున్నాను.

.....................................................

పిటీషనరు సంతకము.

2-వ నమోనా.

మద్రాసు ఋణసమాధానచట్టము సె. 4 (2) ప్రకారము క్రెడిటరు దాఖలుచేయవలసినట్టి పిటీషన్.

మ॥రా॥రా॥ శ్రీ ... ... ... ఋణసమాధాన బోర్డువారికి.
... ... ... ... తాలూకా ... ... ... ... ...జిల్లా
మద్రాసు ఋణసమాధాన చట్టము సెక్షన్ 4 (2) ప్రకారము దాఖలుచేసిన పిటీషన్.

నేను ... ... ... తండ్రిపేరు ... ... కులము ... ...
గ్రామకాపరస్థుడు.... .... ... .... .... ........ .... ....తాలూకా
మనవిచేయునది యేమనగా నాకు .... .... .... .... ఋణస్థునివల్ల
రావలసినట్టి బాకీలను పరిష్కరించవలసినదని కోరుచున్నాను.
ఇందునుగురించి యింకేబోర్డులోను పిటీషన్ పెట్టుకొని
యుండలేదు.

2. 6-వ శెక్షన్ ప్రకారము తప్సీళ్లు యేవనగా :—

| క్రెడిటరు పేరు, అడ్రస్. | డెటరు పేరు, పూర్తి అడ్రస్. | క్రెడిటరుకు రావలసిన బాకీ వివరం. | బాకీ, తేదీ, వడ్డి రేటు, వగైరా తప్సీళ్ళు |
|---|---|---|---|
| | | | |

మొత్తము.

........................................

పిటీషనరు సంతకము.

ఈపిటీషన్‌లో సంగతులన్నియు వాస్తవములని నాకు స్వయముగా తెలిసినందువల్ల ధృవపరచుచున్నాను.

........................................

పిటీషనరు సంతకము.

—(o)—

# తప్పొప్పుల పట్టీ.

| పేజీసంఖ్య. | శెక్షన్. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| 9. | 10. | 1. | 'బోర్డుబాడు' | "బోర్డువాడు" |
| 10. | 10 (3) | 9. | 'పెట్టుకొనవలయును' | "పెట్టుకొనవలయును" |
| 13. | 14. | 5. | 'కుదిరియే' | "కుదిరే" |
| 16. | 16. | మార్జిన్‌లో | 'స్కీములో బాకీ క్రింద యెంతన్నా' | "యెంతకన్నా" |
| 26. | | 1-వ పంక్తి. | "నాన్ అపిషియల్" | "నాన్ అఫిషియల్" |

పుస్తకములు వలయువారు :—

మొరుసువల్లి హనుమంతరావు, బి.యే.,యం.యల్.,
జిల్లాకోర్టు వకీలు,
బ్రాడీపేట, గుంటూరు, అనిగాని,

లేక

నల్లపాటి వెంకట్రామయ్య చౌదరిగారు, బి.యే.,
వకీలు, నర్సారావుపేట, అనిగాని,

వ్రాసిన బడయుగలరు. (తపాలఖర్చు ప్రత్యేకము.)